**కథ**

**నాకు సముద్రమంటే చాలా ఇష్టం. సముద్రాన్ని ప్రేమించేవాళ్లు ప్రకృతినీ దాన్నిబట్టి మనుషుల్నీ మానవ సంబంధాలనీ ప్రేమిస్తారని నాకో గట్టి నమ్మకం.**

నేను చీరాలలో ఒడ్డుని ఉన్న పడవలో కూర్చుని చూసిన సముద్రాన్నే జ్వాల రామకృష్ణాబీచ్‌లో చూసి మానవసంబంధాలని మరోలా విశ్లేషిస్తుందని తెలీదు. ఆ తెలీకపోవడానికి కారణం అప్పటిదాకా తనతో నాకు పరిచయం లేకపోవడమే.

వైజాగ్‌లో తనూ గుంటూర్లో నేనూ ఎంసియే చేసి ఉద్యోగం వేటలో హైదరాబాద్ చేరుకున్నాక అప్పుడైంది మాకిద్దరికీ పరిచయం. జ్వాల నాకు శరత్‌చంద్రని పరిచయం చేసింది, నేను తనకి వెంకటరత్నాన్ని.

వెంకటరత్నం నాకు బియ్యేస్సీలో పరిచయం. ఫైనలియర్ ఎగ్జామ్స్ రాసి ఎవరిదారిన వాళ్ళు విడిపోయాక నాకతన్ని చూడాలని తీవ్రంగా అనిపించేది. మనసతని కోసం తపించిపోయేది.

ఒకసారి తనే ఫోన్ చేసి చెప్పాడు తనకీ అలాగే నన్ను చూడాలన్పిస్తోందని.

''ఏం చేస్తున్నావు?'' అడిగాడు.

''ఖాళీగా ఉన్నాను''

''ఐసెట్ రాయకూడదూ? నేను ప్రిపేరవుతున్నాను''

''ఇంట్లో ఒప్పుకోరేమో? ప్రైవేటుగా ఎమ్మే చదవమంటున్నారు మా నాన్న''

''పెళ్ళి చేసుకుంటావా?''

''అలియెన్సెస్ చూస్తున్నారుగానీ నాకప్పుడే ఇష్టం లేదు''

''నువ్వూ ఎంసియే ట్రై చెయ్యకూడదూ. మరో మూడేళ్ళు కలిసి చదవొచ్చు''

''ఒక్కచోటే వస్తుందనేముంది?''

''కనీసం కాంటాక్ట్‌లో ఉంటాం. నీ మేరేజైపోతే మనం కలుసుకోవడం ఎలా సాధ్యం?''

''ఆర్ యూ ఇన్ లవ్?'' సందిగ్ధంగా అడిగాను.

''ఐ ఫీల్ సో'' సంకోచంగా చెప్పి ''తప్పుగా అనుకోవుగా'' అడిగాడు.

నేను నవ్వేసి ఫోన్ పెట్టేశాను.

అప్పట్నుంచీ ఇంట్లో యుద్ధం మొదలు. ఎంసీయే చదువుతానని నేను, పెళ్ళిచేసి పంపించే పిల్లకి అంత చదువెందుకుని అమ్మ.

''నీ భవిష్యత్తు గురించి నీవుగా ఏమైనా ఆలోచించుకున్నావా? డిగ్రీ అయిపోయింది కాబట్టి పెళ్లిచేసి పంపించాలని మా ఉద్దేశ్యం'' అన్నారు నాన్న.

''ఎంసీయే చెయ్యాలనుంది''

''ఎందుకు? అమెరికా వెళ్ళాలనా?''

''అదింకా నేను చెప్పలేను కానీ ఇప్పట్నుంచే పెళ్లి చేసుకుని బాధ్యతలు మోస్తూ తిరగాలని లేదు''

''ఈ మూడేళ్ళూ అవగానే చేసుకుంటావా? మళ్ళీ పై చదువులంటే ఒప్పుకోను. అంతేకాదు నిన్ను పెళ్ళి చెయ్యకుండా విదేశాలకి పంపను'' కచ్చితంగా అన్నారు నాన్న.

తలూపాను. తర్వాత వెంకటరత్నాన్ని కాంటాక్ట్ చేశాను.

''నీకు లక్‌లో నమ్మకం ఉందా?'' అడిగాడు.

''ఎందుకు?''

''నాకుంది''

''ఐతే నాకూ ఉంటుంది''

# లైఫ్

''లవ్ ట్యూన్స్ టూ హార్ట్స్ టూ వన్ ట్యూన్ అని చాలా కరెక్ట్‌గా చెప్పారెవరో'' అన్నాడు.

''చెప్పవా ఎందుకడిగావో?''

''మన ప్రేమ ఇంకా బలపడి, పెళ్ళికి దారితీసేదైతే ఇద్దరికీ ఒక చోటే సీటొస్తుంది''

''లేకపోతే?''

''పరిస్థితులు బలమైన ఫ్యాక్టర్‌గా వర్కవుట్ అయి మన ప్రేమని డామినేట్ చేస్తాయి''

''ఛ...సిల్లీగా మాట్లాడకు''

అతను నవ్వేసాడు. ''ప్రతిక్షణం నిన్ను చూస్తూ ఉండాలని ఉంటుంది గీతా! నువ్వు కనిపించని సమయంలో ఎంత ఆందోళనగా ఉంటుందో తెలుసా? నీమీద ఎవరైనా పెళ్లికి ఒత్తిడి తెస్తున్నారేమో, ఏదో ఒక బలహీనక్షణంలో నువ్వు ఎస్ చెప్పేస్తావేమోనని భయపడుతుంటాను''

''నామీద నమ్మకం లేదా?''

''నేను పల్లెటూరివాడిని గీతా! మనుషులన్నా విధినీ, దేవుడినీ ఎక్కువగా నమ్ముతాను. నాట్లు వేసాక వర్షాలు ఆగిపోయి నేల నెర్రెలు విచ్చుతుంటే ఆకాశంకేసి చూడడం మినహా మరేదీ చెయ్యలేని నాన్న నిస్సహాయతనీ వరికంకులు పొట్టలు విచ్చాక కోతలకి ముందు వానలు రాకుండా చూడమని అమ్మ దేవుడికి కోళ్ళనీ, మేకల్నీ మొక్కుకోవడాన్ని చూసినవాడిని''

నేను బాగా కదిలిపోయాను. అతను కోరుకున్నట్టే నాకు సీటు రావాలని ఆశించాను. అతను చాలా ఇంటెలిజెంట్. అతన్తో సమానంగా సీటు తెచ్చుకోవాలంటే బాగా కష్టపడాలని కష్టపడ్డాను. ఆపైన విమెన్స్ కోటా సహకరించింది. ఇద్దరికీ గుంటూర్లో సీటొచ్చింది. చూస్తూండగానే మూడేళ్ళూ గడిచాయి.

ఫైనలియర్ అవుతూనే అతనికి హైదరాబాద్‌లో జాబొచ్చింది. నేనూ హైదరాబాద్‌లో జాబ్ చేస్తానగానే ఇంట్లో గొడవ మొదలు. అప్పటికి నాన్నకి మా గురించి చూచాయగా కొంత తెలిసిందనుకుంటా.

''ఎందుకిదంతా? ఎవరికోసం చేస్తున్నావు గీతా?'' మెత్తగా అడిగారు. దాపరికం లేకుండా చెప్పాను.

''మన కులం కాదంటున్నావు. కానీ తనుగా నిన్నిష్టపడి ముందుకొచ్చాడంటే చాలా సంతోషంగా ఉంది. అమ్మ కూడా కాదనదు. నీకెలాంట సంబంధం వస్తుందోనని ఇంతకాలం భయంగా ఉండేది. ఇప్పుడింక మాకా దిగుల్లేదు. మరి నేను వెళ్ళి మాట్లాడి ముహూర్తాలు పెట్టించనా?''

''కొన్నాళ్ళు జాబ్ చేశాక?''

''ఏం వాళ్లమాటెలా ఉన్నా మనకున్నది మీ ఇద్దరికీ చాలదా?''

''అలాగని కాదు. ఎవరిదివాళ్ళు సంపాదించుకోవడంలోని ఆనందం మాకూ తెలియాలి''

''అప్పటికి మనసు మారి అతను చేసుకోనంటే?''

''అతను కాదనేంత మైనస్ పాయింట్లు నాలో లేవు''

''ఒకవేళ కాదంటే?''

''మీరు చూపించిన వ్యక్తిని చేసుకుంటాను. ఐదేళ్ళ పరిచయం మాది. ఇలాగని ఎవరికేనా తెలుసునా నాన్నా? మా ప్రేమ మా గుండెల్లోనే ఉంది. అతను కాదన్నా నాకు చెడ్డపేరు రాదు. కొంతబాధ వుండకుండా ఉండదు. దాన్ని నేను అధిగమించగలను. మోసం చేసినవాడి కోసం ఏడ్చి బ్రతుకు పాడుచేసుకునేంత తెలివితక్కువదాన్ని కాను నేను. అతను చాలా యాంబిషస్ పర్సన్. విజయం కడపటి అంచుదాకా జైత్రయాత్ర చేసే ఊపులో ఉన్నాడు. పెళ్ళి పేరుతో డైవర్ట్ చెయ్యడం నాకిష్టం లేదు. ఇంకొద్దిరోజులు ఓపికపట్టండి''

''స్టేట్స్ వెళ్తాడటనా?''

''ఎంసీయేకి ఇప్పుడక్కడ అవకాశాలు లేవు. తన డబ్బు పెట్టుకుని ఎంఎస్ చేసే స్తోమత లేదత

నికి. వాళ్ళది చాలా సాదా కుటుంబం''

''ఆడపిల్ల ప్రేమలో పడిందంటే ముందూ వెనకా చూసుకోకుండా ఏ గోతిలో పడుతుందోననే భయం ఉండేది ఒకప్పుడు. తరం మారింది. మగ పిల్లల్లాగే మీరూ చాలా అంచనాతో ఉంటున్నారు'' అన్నారు నాన్న.

''ఇంకొక్క ఏడాది టైమిస్తాను'' నాన్న హెచ్చరించారు. చిన్నాన్నగారింట్లో నన్ను ఉంచేందుకు ఏర్పాటైంది.

అలా ముందు వెంకటరత్నం, తర్వాత నేనూ హైద్రాబాద్ చేరుకున్నాక జ్వాల పరిచయమైంది. తన ద్వారా శరత్‌చంద్ర. అతను నా ఇమ్మీడియెట్ బాస్ కూడా.

★ ★ ★

మా కంపెనీ లే ఆఫ్ లిస్టులో శరత్‌చంద్ర పేరుంటుందని ఎవరం ఊహించలేదు. అతను కూడా అనుకుని ఉండడు.

చిన్నపిల్లవాడు బలమంతా ఉపయోగించి బెలూన్ ఊది అది బాగా సాగాక సరిగ్గా పట్టుకోలేకపోతే గాలిని కోల్పోయి ముడుచుకుపోయినట్లు సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ కూడా క్రమంగా కుదించుకుపోతోంది. పందొమ్మిది వందల తొంభైల్లో కంప్యూటర్ హేండ్స్‌కి ఐటీకీ ఉన్న ప్రాస్పెక్ట్స్ చూసి అంతా సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ వెంటపడ్డారు. తమ బలం కొద్దీ దాన్ని ఉబ్బించారు. ఇప్పుడది గాలిని కోల్పోయి యథాస్థితికి వచ్చేస్తోంది.

ఇంక శరత్‌చంద్ర.

యంగ్ అండ్ డైనమిక్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. యువతీ యువకులందరికీ అతనో రోల్‌మోడల్. వెంకటరత్నానికైతే ఏకంగా ఆరాధ్యదైవమే. మా కంపెనీలో ఎండీ దగ్గర్నుంచీ హార్డ్‌వేర్ మెకానిక్ దాకా అందరి నోట్లోనూ అతని పేరే ఆడేది. ఎక్కడ ఏ సమస్య ఉన్నా అతన్నే పిలిచేవారు.

ప్రస్తుతం వర్క్ కల్చరంతా అమెరికన్ స్టైల్లో నడుస్తోందంటే అది అతిశయోక్తి కాదు. గవర్నమెంట్ ఆఫీసుల్లోలా వర్క్ డిస్ట్రిబ్యూషన్ ఉండదు. ఒక్కొక్కరికీ ఒక్కో లైవ్ ప్రాజెక్టు ఇచ్చి, వర్క్ టైం ఇస్తారు. ఎవరెంత వర్క్‌టైం మిగుల్చుకున్నారన్న దానిమీద వారి సమర్థత నిర్ధారించబడుతుంది. మా కంపెనీ మంచి బూమ్‌లో ఉన్నప్పుడు రాత్రి పన్నెండింటిదాకా కూడా చేసేవాళ్లం. శరత్‌చంద్ర మాతో ఉండేవాడు.

అలాంటి శరత్‌చంద్ర లే ఆఫ్ అయ్యాడంటే...

నాకు కాళ్లకింద నేల కదులుతున్నట్టయింది. నన్ను నేను కంట్రోల్ చేసుకుని అతని ఛాంబర్లోకి వెళ్ళాను. టేబుల్ మీద రెండు మోచేతులూ ఆన్చుకుని, అరచేతుల్లో ముఖం దాచుకుని ఉన్నాడు.

అతని వంటమీంచీ వచ్చే పెర్‌ఫ్యూమ్ వాసన, బట్టల్తీరూ అన్నీ వెలవెలబోతున్నాయి.


''శరత్!'' పిలిచాను.

అతను నెమ్మదిగా తలెత్తాడు.

''అంతా అయిపోయింది. అయాం ఆన్ రోడ్స్'' అన్నాడు అస్పష్టంగా.

''మీరు లే ఆఫ్ కావడమేమిటి? నమ్మలేకపోతున్నాను''

''ఎస్. నేనే నమ్మలేకపోతున్నాను.



నలుగురు స్టాఫ్‌తో మొదలైనప్పుడు ఈ కంపెనీలో అడుగుపెట్టాను. అప్పట్నుంచీ ఇప్పటిదాకా దీని గురించి కృషిచేశాను. కానీ, నేను నేను వర్క్నే. అందుకే ఈ లే ఆఫ్'' అతని గుండెల్లోని ఆవేదన మాటల్లో వ్యక్తమైంది.

''జీఎంగారిని కలిసారా''

''ఆయనే స్వయంగా చెప్పారు''

నాకింకేం మాట్లాడాలో తెలీలేదు. అతను మళ్ళీ ముఖం చేతుల్లో దాచుకున్నాడు. నేను వచ్చేశాను.

స్టాఫంతా వచ్చే ఉన్నాం. ఎవరికీ పని ధ్యాస కలగడంలేదు. ''మనం గమనించడం లేదుగానీ ఈమధ్య పని ఒత్తిడి తగ్గింది చూశారా?'' అన్నాడు జావేద్.

''ఇదివరకట్లా కొత్త ప్రాజెక్ట్ ఇవ్వడం లేదు. పాత వర్క్ అప్‌డేట్ చేయిస్తున్నారు''

''యూ యస్ మళ్ళీ రెండులక్షల మందిని లే ఆఫ్ చేసింది''

''వాళ్ల సెనేట్‌లో బాగా మూవ్ చేస్తున్నారుట. ఇమ్మిగ్రేషన్స్ తగ్గించమని''

''సెప్టెంబర్ 11 ప్రభావం బాగా ఉంది. మొత్తం ఆసియా వారినే అసహ్యించుకుంటున్నారు వాళ్ళు''

''మనం బెంచిలో ఉన్నామా?'' ఎవరిదో ప్రశ్న.

అప్పటిదాకా అస్పష్టంగా పొగమంచులా పరుచుకుని ఉన్న భయం ఒకచోట పోగై గుండెల్లోకి చేరుకున్నట్టు చల్లనిభావన నన్ను వణికించింది.

ఒరాకిల్ మేథ్యూస్, సిస్టమ్స్ జావేద్, ఆటోకాడ్ మూర్తి... అంతా ఔట్ డేటెడ్ ఫిగర్స్‌లా, ఫేడౌట్ ఐనట్లు కన్పించారు. శరవేగంతో మారిపోయే ఈ ఫీల్డులో ఎవరికి ఏ లాంగ్వేజి మీద, ఏ ప్రోగ్రాం మీద ఎంత కమాండ్ ఉన్నా ఖచ్చితమైన ఫ్యూచర్ ఉండదనే భావన ముల్లులా గుచ్చుకుంది.

''కంపెనీ మూసేస్తారేమో!'' మేథ్యూస్ అన్నాడు.

''ఛ...కాదేమో. శరత్‌చంద్ర లాటివాళ్లంటే వైట్ ఎలిఫెంట్స్. పాతికవేల జీతం పెర్క్స్, ఏసీ

**ఎస్. శ్రీదేవి**

ఛాంబరు, లాప్‌టాప్... (ప్రాజెక్ట్) లేనప్పుడు ఇంత ఖర్చు దేనికని పంపేశారు. మనదేముంది? అతనికి [illegible]తో పదిమందిని మెయింటైన్ చేయ్యొచ్చు'' ఖండించాడు జావేద్.

''పికప్ అయ్యాక మళ్ళీ స్టాఫ్ కావాలంటే ఎక్కడి నుంచీ వస్తారు?'' సమర్థించాడు మూర్తి.

## భాషా సమస్య

**దర్శకుడు మణిరత్నం అటు హిందీ, ఇటు తమిళ భాషల్లో నిర్మిస్తున్న సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేసి మురిసిపోతున్న సిమ్రాన్‌కి చిన్న షాక్ తగిలింది. నటనకు భాష అడ్డుకాదని అప్పుడప్పుడూ చెబుతుంటారు తారలు. అయితే సిమ్రాన్‌కి ఇదే సమస్య అయి కూర్చుంది. మణిరత్నం హిందీలో 'యువ', తమిళంలో 'ఆయుధ యెజుతు' పేరుతో నిర్మిస్తున్న రెండుచిత్రాల్లో హీరోయిన్ సిమ్రాన్. అయితే తమిళంలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం కోసం పనిచేస్తున్న సిమ్రాన్‌కి భాష సమస్య తలెత్తడంతో ఆమెని తప్పించి ఆమె స్థానంలో ఇషా డియోల్‌ని సెలెక్ట్ చేసుకున్నారట. ఇప్పుడు ఇషా నింపాదిగా తమిళంలో నేర్చుకుంటోంది.**

ఎవరికీ ఉన్న ఉద్యోగం వదులుకోవాలని లేదు. ఇక్కడే ఉండి ఇంకొంచెం ఎదగాలని కోరుకుంటున్నారు. రెండున్నరేళ్ళ బాల్యం నుంచీ మొదలుపెట్టి ఇరవయ్యేళ్ళ వయసుని ఖర్చుపెడ్తే వచ్చిన ఎంసియ్యే డిగ్రీతో వచ్చిన వుద్యోగానికి స్థిరత్వం లేకపోవడంలో ఉన్నంత ఐరనీ ఇంకెక్కడా లేదు. పోయేది ఉద్యోగం ఒకటే కాదు, ఆత్మ విశ్వాసం కూడా.

వెంకటరత్నం గుర్తొచ్చాడు. వారం రోజులు శలవు పెట్టి వాళ్ళ ఊరెళ్లాడు. శరత్‌చంద్ర విషయం తెలిస్తే ఎంత అప్సెటౌతాడో? వాళ్ళ కంపెనీ కూడా డల్‌గానే ఉందట. వాళ్ల దగ్గిరా లే ఆఫ్‌లౌతున్నాయి. కళ్లముందు ఇన్ని మార్పులొస్తున్నా అతనికీ ఈ ఫీల్డంటే ఉన్న క్రేజ్ తగ్గదు. వినూత్నమైన మార్పేదో ప్రభంజనంలా వచ్చి చుట్టుముడుతుందని నమ్ముతాడు.

నేను ఆలోచనల్లో ఉండగానే శరత్‌చంద్ర తన పర్సనల్ ఫైల్ సర్వీసు సర్టిఫికెట్ తీసుకుని కారుతాళాలు హేండోవర్ చేసేసి మా ముందునించీ వెళ్ళిపోయాడు. అరగంట తర్వాత మా ఎండీకి నిమ్స్ నుంచీ ఫోనొచ్చింది. ఆ టైంలో నేనక్కడే ఉండడం అత్యంత విషాదకరమైన విషయం.

''శరత్‌చంద్రగారికి హార్ట్ ఎటాక్ వచ్చింది. మా దగ్గర అడ్మిట్ అయ్యారు'' అన్న నిమ్స్ ఫోన్‌కాల్‌కి ''అతనిప్పుడు మా దగ్గర ఎంప్లాయీ కాదు'' అనే మా ఎండీగారి జవాబు.

కార్పొరేట్ ప్రపంచంలో మనిషి మీద విలువ ఎంత ఫ్లెగ్జిబుల్‌గా ఉంటుందో నా మనసులో పాయిజనస్ నీడిల్‌తో ఇంజెక్ట్ చేసినట్లు ఇంకింది. నిజానికింత నిక్కచ్చిగా ఉండాల్సిన అవసరం ఉందా? మనిషికీ మనిషికీ మధ్య నుండే సంబంధాలు కొత్త రూపాన్ని దిద్దుకుంటున్నాయి. మనిషి పైకొచ్చి ఒక స్థాయిని చేరుకోవడానికి తన శక్తిని మించి కష్టపడుతున్నాడు. చేరుకున్నాక అక్కడి అస్థిరత్వం అతన్లోని మానవీయతని దెబ్బతీస్తోంది. శాడిజం నిద్రలేస్తోంది. ఇప్పటి ఈ అకేషన్‌లో మా ఎండీయేనా అంతే, ఇలాంటి మరో సందర్భంలో శరత్‌చంద్రేనా అంతేనేమో!

ఇంతకీ ఎందుకొచ్చింది అతనికీ హార్ట్ ఎటాక్? లే ఆఫ్ కావటాన్ని తట్టుకోలేకపోయాడా? జ్వాలకి వచ్చిందా? లేక ఆమెకి చెప్పేంత టైం కూడా లేదా? ఒంటరిగా మృత్యువుతో పోరాడుతున్నాడా? ఒక వ్యక్తి తనంతట తనే హార్ట్ ఎటాక్‌ని సస్పెక్ట్ చేసి, హాస్పిటల్లో చేరడంకన్నా పెద్ద విషాదం ఇలా డిస్‌వోన్ చెయ్యబడడం, నా కళ్లలో నీళ్ళు తిరిగాయి.

వెంటనే అతన్ని చూడాలనిపించింది. స్నేహం, కృతజ్ఞత, అభిమానం, ప్రేమ, ద్వేషం కూడా. ఇవే కదూ అనుబంధాలంటే? ఏమీకానట్లు తటస్థంగా ఉండడంకన్నా ద్వేషించడమే ఒక్కొక్కప్పుడు బెటరేమో?

''సర్! లీవు కావాలి'' అన్నాను ఎండీతో.

''నిమ్స్‌కా? శరత్‌చంద్రని చూడడానికా? వెళ్లగానే ఫోన్ చెయ్యి ఎలా ఉన్నాడో!'' అన్నాడాయన వెంటనే లీవ్ శాంక్షన్ చేసి.



తలూపి బైటపడ్డాను. నిమ్స్ చేరుకునేసరికి శరత్‌చంద్ర ఐసీయూలో ఉన్నాడు. ఒంటరిగా, నిద్రలో ఉన్నాడు. డ్యూటీ డాక్టర్తో మాట్లాడాను. మైల్డ్ ఎటాక్ అనీ, సర్జరీ అవసరం ఉండకపోవచ్చనీ, ఐనా నలభైఎనిమిది గంటలు అబ్జర్వేషన్లో ఉండాలనీ చెప్పాడు. అందుకే ఐసీయూలో ఉంచారట.

''అడ్వాన్స్ పే చేశారా?'' అడిగాను రిసెప్షన్లో.

''క్రెడిట్‌కార్డు నెంబరిచ్చారు'' రిసెప్షనిస్టు చెప్పింది. మళ్ళీ వచ్చి సిస్టర్ని అడిగాను. మెలకువ ఎప్పుడొస్తుందని. చెప్పలేకపోయింది. అతను లేచేదాకా అక్కడే ఉండి నేను చేసేదేమిటో తెలీలేదు. అలాగని వదిలేసి వెళ్ళలేకపోయాను.

శరత్‌చంద్ర పేరెంట్స్ ఢిల్లీలో ఉంటారు. వాళ్ల ఫోన్ నెంబర్ నాకు తెలీదు. అసలతని గురించి నాకే వివరాలూ తెలీవు, జ్వాల చెప్పినవి తప్ప. జ్వాల ఇక్కడెందుకు లేదు. తెలీదా ఇంకా? తెలీకుండా ఎలా ఉంటుంది? లే ఆఫ్ విషయాలు చాలా తొందరగా తెలిసిపోతాయి. తనకి ఫోన్ చేశాను. సెల్ ఆఫ్‌లో ఉంది.

దాదాపు రెండుగంటలల తర్వాత శరత్‌చంద్రకి మెలకువ వచ్చింది. అద్దాల తలుపుల్లోంచి నన్ను చూసిన

అతని కళ్లల్లో విస్మయం. పల్చటి కన్నీటిపొర, ఆ తర్వాత పెదాల మీద చిన్న చిరునవ్వు. లోపలికి రమ్మనట్టు చెయ్యూపాడు.

చెప్పులు విడిచి లోపలికి అడుగుపెట్టాను. అతన్నలా చూస్తూంటే చాలా బాధనిపించింది. ముప్ఫయ్యేదేళ్ళ వయసు ముఖంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

''నీకెలా తెలిసింది?''

''ఎలా ఉంది?'' అడిగాను.

''ఐయాం ఓకే. పెర్ఫెక్ట్లీ ఓకే. పంజగుట్ట దగ్గర ఓ ఫ్రెండుంటే వాడిని కలవాలని వస్తున్నాను. సడెన్‌గా ఛెస్ట్ పెయిన్ మొదలైంది, చెమట కూడా పట్టింది. వెంటనే వచ్చి జాయినైయ్యాను'' అన్నాడు.

## కొత్తదనం

**అమ్మాయిలు చాలామంది అబ్బాయిల్లా మేకప్ వేసుకుంటుంటారు. ఇలాంటివారిని టామ్‌బాయిస్ అంటుంటారు. ఇపుడు ఇలాంటి క్యారెక్టర్‌తో అందర్నీ అలరించడానికి సంసిద్ధం అవుతోంది సోనాలీబెంద్రే. పెళ్లయ్యాక ఎక్స్‌పోజింగ్ కొంచెం తగ్గించిన సోనాలీ ఇప్పుడు చాలా ఆత్మవిశ్వాసంతో ముందుకి సాగుతోంది. పాత్రలకి తగ్గట్టుగా ఆమె తన కెరీర్‌ని ప్లాన్ చేసుకుంటోంది. గ్లామర్‌గా తయారుకావడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోన్న సోనాలీ ఏం జరిగినా పట్టించుకోకూడదంటోంది. 'హమారా దిల్ ఆప్కే పాస్' చిత్రంలో తనది టామ్‌బాయ్ పాత్ర అని చెబుతున్న సోనాలీ మాటల్లో, హావభావాల్లో కొత్తదనం కన్పిస్తోంది.**

అతనేదో దాస్తున్నాడనిపించింది. నా దగ్గర చెప్పలేకపోతున్నాడా?

''జ్వాలకి తెలుసా?'' అసంకల్పితంగా అడిగాను. అతని ముఖంలో నవ్వు మాయమైంది.

ఏదో జరిగింది. ఏం జరిగింది? ఉద్యోగం పోవడమనేది ప్రైవేట్ సెక్టార్లో చాలా కామన్. దానికి అప్‌సెట్ అయి హార్ట్ ఎటాక్ తెచ్చుకునేంత సున్నితమనస్కులు సాధారణంగా ఉండరు. ఇంకేదైనా జరిగిందా?

''మీ వాళ్లకి తెలిసిందా?''

తలూపాడు. ''రేపటికల్లా వచ్చేస్తారేమో!'' అన్నాడు.

''గీతా నీకెలా తెలిసింది?'' అడిగాడు తనే మళ్ళీ.

''ఎండీకి నిమ్స్ నుంచీ ఫోనొచ్చింది. అప్పుడు నేనక్కడే ఉన్నాను. ఆయన చెప్పాడు''

''ఐసీ''

సిస్టరొచ్చింది. ''మీరింక వెళ్లండి మేడమ్'' అంది.

''అటెండెంట్?'' సందిగ్ధంగా అడిగాడు.

''ఐసియూలో ఎవర్నీ ఉండనివ్వరు''

నేను శరత్‌చంద్రకేసి చూశాను. ''నాకేం ఫర్వాలేదు. వెళ్ళు గీతా?'' అన్నాడు.

''ఏం జరిగింది? ఏదో దాస్తున్నారు'' అన్నాను.

అతనొక్క క్షణం మౌనంగా ఉండిపోయాడు. సిస్టర్ నేనెప్పుడు వెళ్తానా అన్నట్టు అక్కడే నిలబడి చూస్తోంది. ఉండమన్నట్టా, వెళ్లమన్నట్టా అతని అభిప్రాయం? ఏమైనా చెప్తాడా?


చప్పుని నా చెయ్యి పట్టుకున్నాడు. ''నాకో హెల్ప్ చేస్తావా'' ఆర్తిగా అడిగాడు.

''చెప్పండి''

అతను చెప్పలేకపోతున్నాడు. అదోలాంటి అనీజీనెస్.

''ప్లీజ్! బీ ఫ్రీ'' అన్నాను.

''రెండుసార్లు జ్వాలకి ఫోన్‌చేసి నా పరిస్థితి చెప్పబోయాను. తను వినిపించుకోకుండా బిజీగా ఉన్నానని చెప్పి కట్ చేసింది. మళ్ళీ చెయ్యాలంటే ఉహూ...నావల్లకాదు'' అన్నాడు ముఖమంతా ఎర్రబడుతుండగా. జ్వాల ఏదో బిజీలో ఉండి సరిగ్గా వినిపించుకుని ఉండదు. ఇతను హర్టయ్యాడు. ఇతననేకాదు ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఎవరేనా అలాగే అనుకుంటారు.



''జ్వాల నిజంగానే ఏదో హడావిడిలో వుండి ఉంటుంది. అందుకే సరిగ్గా వినిపించుకుని ఉండదు. నేను వెళ్ళి తీసుకొస్తాను. మీరు వెళ్ళమన్నట్టుకాక, నేనే క్యాజువల్‌గా వెళ్ళినట్టు వెళ్తాను. సరేనా?'' అడిగాను.

''థ్యాంక్స్'' రిలీఫ్‌గా అన్నాడు. ఇంకా నా చేతిని వదిలిపెట్టలేదు. అలాగే పట్టుకుని అడిగాడు ''గీతా! నేనెవర్నని, ఏమౌతానని ఇంత శ్రమ తీసుకుంటున్నావు?''

''శ్రమేముంది? ఫ్రెండ్‌గాబట్టి చేస్తున్నాను. మరి వెళ్ళనా? సాయంత్రం మళ్ళీ వస్తాను. ఈలోగా ఏం కావాల్సినా నా సెల్‌కి చెయ్యండి'' చెప్పాను.

''టెన్షన్స్ ఉండకూడదని ఆయన దగ్గర్నుంచీ ఫోన్ తీసేసుకున్నాం. మీ నెంబరు రిసెప్షన్లో ఇచ్చి వెళ్లండి. అవసరమైతే కాంటాక్ట్ చేస్తాం'' అంది సిస్టర్ నాతోపాటే నడుస్తూ.

నేను రిసెప్షన్లో నెంబరిచ్చి బైటికి నడిచాను. ఆ. వెళ్లడం జ్వాల రూంకి. కానీ తను లేదు. నేనొస్తే ఇమ్మందని చిన్న లెటరిచ్చింది. అంతా అసహజంగా ఉంది. మడత విప్పి చదవసాగాను.

గీతా!

నువ్వు నన్ను వెతుక్కుంటూ వస్తావని తెలుసు. నన్నెలాగేనా వెంటబెట్టుకుని వస్తానని శరత్‌కి మాట కూడా ఇచ్చి ఉంటావు. నువ్వీ లెటర్ చదువుతుండే టైంకి నేను మా ఊరెళ్ళే ట్రెయిన్లో సగందార్లో ఉంటాను. దీన్ని పారిపోవడం అంటారా? అననీ. బాధపడను. నా స్థానంలో శరత్ ఉన్నా మరో ఆలోచన లేకుండా అతను చేసేదీ ఇదే, అయాం సారీ.

ప్రస్తుతపు మార్కెట్ పరిస్థితుల్లో అతనికి మరో జాబ్ రావడం కష్టం. చిన్న చిన్న ఉద్యోగాలు అతను చెయ్యలేడు. అతని క్వాలిఫికేషన్‌కీ, ఎక్స్‌పీరియన్స్‌కీ తగిన జాబ్ రాకపోయినా నేను చేస్తూ తను చెయ్యకపోయినా అతన్లో ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ మొదలౌతుంది. ఇప్పటికే కెరీర్ కోసం ఏడేళ్ళు ఆగాము.

ఎక్కడ బయల్దేరామో మళ్లీ అక్కడికే చేరుకున్నామనిపిస్తోంది నాకైతే. ఇల్లు, కారు... అన్నీ అమర్చుకున్నాక తర్వాత ఎంజాయ్ చేయడానికి 'పెళ్ళి' అనేది శరత్‌చంద్ర సిద్ధాంతం. నన్ను ప్రేమించడానికి అతనుండి, ఎలాంటి బాధ్యతలూ లేకుండా ఉండడం నాకూ బాగానే ఉండేది.

కానీ అతన్తో పెళ్ళి ప్రస్తావన తెచ్చాక, అతను తన డ్రీమ్స్ గురించి చెప్పాకే నేనీ కేర్‌ఫ్రీ లైఫని ఎంజాయ్ చెయ్యడం ప్రారంభించాను. ఇదంతా సముద్రం ఒడ్డున నిలబడి కెరటాలు తగ్గాక స్నానం చేయాలనుకోవడం లాంటిది. పెళ్లిని కష్టసుఖాలనించీ, బాధ్యతలనించీ వేరుచేసి చూడడం కూడా అలాంటిదే.

గీతా!

ఇద్దరు మగవాళ్ళు స్నేహంగా ఉండొచ్చు. ఇద్దరు ఆడవాళ్ళు స్నేహంగా ఉండొచ్చు. ఆడా మగా కూడా స్నేహంగా ఉండచ్చు. కానీ ప్రేమికులు అలా ఉన్నారంటే వాళ్ళలోనో, వాళ్ళ ప్రేమలోనో ఏదో లోపం ఉన్నట్టే.

మేం ఒకరినొకరం ఇష్టపడ్డాం. పెళ్లిచేసుకోవాలనుకున్నాం. అదొక అగ్రిమెంట్. మేం కెరీర్ గురించీ, భవిష్యత్తు గురించే మాట్లాడుకునేవాళ్లం.

అతనెప్పుడూ నా అందాన్నీ, కోమలత్వాన్నీ ప్రశంసించలేదు. తన చూపుల్తోగానీ, స్పర్శతోగానీ నాలో స్త్రీత్వాన్ని తట్టిలేపలేదు.

నేనొప్పుకుంటే మా మధ్య ఎఫైర్స్ ఉండేవేమో! పెళ్లికి ముందు నాకలాంటివి ఇష్టంలేదు.

గీతా!

అయాం టైర్డాఫ్ దిస్ గేమ్. నాకు స్థిరపడి సుఖంగా బ్రతకాలని ఉంది. ఇతన్తో ఇప్పుడెలా? అప్పుడే మా పెళ్ళై ఉంటే అది వేరు.''

నా చేతిలోని ఉత్తరం జారిపోయింది. వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోయాను. జ్వాల మనసు విరిగిపోయింది. శరత్‌చంద్ర ఎంత నైరాశ్యంలో కూరుకుపోయాడో అంతకంటే ఎక్కువ నిరాశలో ఉంది జ్వాల.

''జ్వాల నిర్ణయం కరక్టే. పెళ్లంటూ చేసుకుంటే ఎప్పుడో చేసుకోవలసింది. ఉద్యోగం లేక ఆరోగ్యం లేక ఇప్పుడింకేం పెళ్ళి అతన్తో?'' అంది జ్వాల రూమ్మేట్. జ్వాల చేసింది తప్పో, రైటో. ఇది మాత్రం సందర్భం కాదు. అతనికి తగ్గి డిశ్చార్జయ్యాక ఇద్దరూ కలిసి చర్చించుకుని విడిపోవాల్సింది. ఎందుకింత తొందరపడింది?

నా తల వేడెక్కిపోతోంది. లెటర్ తీసుకుని నారూంకి వచ్చేశాను.

ఆలోచనల్తో మెదడు మొద్దుబారిందో లేక అలసటతో నిస్త్రాణే కలిగిందో, ఫోన్ రింగ్ అవుతుంటే మళ్ళీ బాహ్య స్పృహ కలిగింది.

శరత్‌చంద్ర!

ఏమీ మాట్లాడలేకపోయాను. నా మౌనాన్నిబట్టి తనే అంతా గ్రహించాడు. అతనివైపునించీ కూడా కొద్ది మౌనం. తర్వాత

''జాబ్ పోవడంకన్నా పెద్ద లేఆఫ్ ప్రేమికుడి పోస్ట్ లోంచీ తొలగించబడడం'' అనేసి పెట్టేశాడు.

ఏడుపు ముంచుకొచ్చింది నాకు. పెద్ద సుడిగాలిలో కొట్టుకుపోతున్న గడ్డిపరకలా గిజగిజలాడాను. ఈ సుడిగాలి నన్నెటు తీసుకెళ్ళబోతోంది? వెంకటరత్నంతో పరిచయం పెరగకపోతే ఈపాటికి పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లల తల్లినయ్యేదాన్ని. అమ్మతో కబుర్లు చెప్తూ అమాయకంగా ఉండేదాన్ని. వెంకటరత్నం నన్ను హైదరాబాద్ చేర్చాడు. అక్కడ చీరాలలో జీవితమంటే మనుషులు, మమతలు. ఇక్కడ? కెరీర్, డబ్బు, తెలివి కలిస్తే మనిషి. దాన్ని అనుసంధానించుకుని జీవితం. ఎటు నా తదుపరి ప్రయాణం? ఏడ్చేశాను.

★ ★ ★

శరత్‌చంద్ర చాలా గమ్మత్తుగా త్వరగా రికవరయ్యాడు. కానీ వెనకటి మనిషి కాలేదు. జరిగినదానంతటికీ తక్షణ పరిణామంలా నా పెళ్ళి వెంకటరత్నంతో జరిగిపోయింది.

పెళ్లికి శరత్‌చంద్ర వచ్చాడు. మమ్మల్ని దీవించాడు. అతన్లో చాలా మార్పు.

ఒకప్పటి డైనమిక్ యంగ్ హీరో కాదు. ఎవరికీ రోల్‌మోడల్ కాదు.

మళ్ళీ హైదరాబాద్ వచ్చాం. పెళ్లికి ముందు ఇద్దర్లోగల ఇండివిడ్యువాలిటీ తగ్గింది. ఒకరికోసం ఒకరం అడ్జస్ట్ అవుతున్నాం. ఒకరికొకరం కొత్తగా పరిచయమైనట్టున్నాం. అప్పటిదాకా నన్ను తాకని వాడల్లా చనువుగా దగ్గరికి తీసుకుంటాడు. ఏవో చెప్తాడు. ఇద్దరిమధ్యా హద్దులు చెరిగిపోయాయి. అతని స్పర్శలో నాకెంతో ప్రేమ, కంఫర్ట్ దొరుకుతాయి. అతని గుండెల్లో తలదాచుకుని పడుకుంటే స్వర్గం ఎక్కడో లేదనిపిస్తుంది. మేం విడివిడిగా ఉంటూ ప్రేమించుకుంటున్నప్పటికీ, ఇప్పటికీ ఎంతో తేడా! జ్వాల మిస్ చేసింది దేన్నో అర్థమైంది.

★ ★ ★

శరత్‌చంద్ర పేరెంట్స్ దగ్గరికి ఢిల్లీ వెళ్లడానికి నిశ్చయించుకున్నాడు.

ఇక్కడ నాలుగైదు ఇంటర్వ్యూలు చేశాడుగానీ సంతృప్తిగా లేదట.

''పాతిక వేలదాకా ఎదిగిన నేను మళ్ళీ ఏ ఐదువేల దగ్గరో ప్రారంభించలేను. నా ఎక్స్‌పీరియన్స్, బ్యాక్‌గ్రౌండ్ చూసి అలాంటి ఆఫర్స్ కూడా ఎవరూ ఇవ్వలేకపోతున్నారు. అక్కడికెళ్ళి ఆలోచిస్తాను'' అన్నాడు.

హైదరాబాద్ వీధులు, టాంక్‌బండ్ చిన్నబోతున్నాయి. నలుగురం కలిసి తిరిగేవాళ్ళం. ఆ వెలితి నన్నూ వెంకటరత్నాన్నీ బాధిస్తోంది. ముఖ్యంగా శరత్‌చంద్రని చూసినప్పుడు.

★ ★ ★

శరత్‌చంద్ర ఢిల్లీ వెళ్ళేరోజు నేనూ, వెంకటరత్నం స్టేషన్‌కి వెళ్లాం. ఇంకా చాలామంది వచ్చారు సెండాఫ్ చెప్పడానికి.

రైలు కూతకూసి కదలడానికి సిద్ధంగా ఉంది. అప్పుడన్నాడు శరత్‌చంద్ర ''జ్వాల డిపెండెంట్ వీసామీద స్టేట్స్ వెళ్లింది'' అన్నాడు నేనడగని ప్రశ్నకి జవాబుగా. చప్పున అతని ముఖంలోకి చూశాను.

శరత్‌చంద్ర చెప్పింది విని అదోలా నవ్వాడు వెంకటరత్నం.

''అమెరికాని మనకి పరిచయం చేసింది కొలంబస్. అక్కడికి మనని తీసుకెళ్ళే విమానాన్ని కనిపెట్టింది రైట్ బ్రదర్స్. వీళ్లంతా మగవాళ్ళే. అంతే కాదు, కంప్యూటర్ని కనిపెట్టిన బాబేజి, మైక్రోసాఫ్ట్ త్రిశంకుస్వర్గపు అధినేత బిల్‌గేట్స్ కూడా మగవాళ్ళే. ఏం చేసినా మగవాళ్ళే చేస్తారు'' అన్నాడు.

''గీత నీకోసం ఎంసీయే చదివింది. అవసరం లేకున్నా ఉద్యోగానికి హైద్రాబాద్ వచ్చింది'' అన్నాడు శరత్‌చంద్ర.

''ఇప్పుడు జ్వాలని డిపెండెంట్‌గా మార్చింది కూడా మగవాడే''

''ఒకరు కాదు ఇద్దరు. నేను కూడా... నేనేనేమో! ఐతే ఒక్కరే. ఇద్దరు కాదు'' అన్నాక శరత్‌చంద్ర కళ్ళల్లో నీళ్ళు నిల్చాయి.

గ్లాసెస్ జేబులోంచీ తీసి పెట్టుకుని రైలెక్కేసాడు. ఆ తర్వాత కనుమరుగైపోయాడు.

✤

